
ఎమ్మెల్సీ ఎన్నికలపై నాయకుల గురి



సత్యనారాయణ గౌడ్ | కృష్ణారావు | ఆర్. సత్యనారాయణ

- ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ షురూ
- గ్రాడ్యుయేట్ టీచర్ల మద్దతుతో గెలుపుపై బీజేపీ ఆశలు
- అధికార కాంగ్రెస్‌కు సవాలుగా మారనున్న ఎన్నిక
- బరిలో నిలిచేందుకు బీఆర్ఎస్ సిద్ధం
- స్వతంత్రులు సైతం పోటీకి అవకాశాలు

నిర్మల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లా నియోజకవర్గ టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక వ్యవహారం ప్రస్తుతం అన్ని ప్రధానపార్టీల్లో హాట్‌టాపిక్‌గా మారుతోంది. ఈ సారి ఎలాగైనా తమ మద్దతుతో అభ్యర్థులను బరిలోకి దింపి గెలుపు సాధించాలని అన్ని ప్రధాన పార్టీలు పట్టుదలతో వ్యవహరిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలతో పాటు బీఆర్ఎస్ పార్టీ సైతం ఈ సారి ఎలాగైనా ముఖ్యంగా గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిని రంగంలోకి దింపాలని నిర్ణయించాయి. దీనికి అనుగుణంగానే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముందస్తు ఎన్నికల వ్యూహాన్ని రచించే పనిలో నిమగ్నమయ్యాయి. దీనికి అనుగుణంగా ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ మొదలు కావడంతో ఈ పార్టీలు ఈ దిశగా దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఓటర్ల నమోదు ప్రక్రియపై తమ నేతలకు, క్రియాశీలక కార్యకర్తలకు అనుబంధం సంఘాల బాధ్యులకు బాధ్యతలు అప్పగించాయి. దీంతో వారంతా గ్రాడ్యుయేట్‌ల వివరాలను సేకరిస్తూ వారి చేత ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ సారి ఎలాగైనా తమ సిట్టింగ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని నిలుపుకోవాలని భావిస్తోంది. దీనికి అనుగుణంగా నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పట్టున్న నేతకు అభ్యర్థిత్వం ఖరారు చేయాలని భావిస్తోంది. అలాగే బీజేపీ పార్టీ సైతం నాలుగు ఉమ్మడి జిల్లాల్లో బలంగా ఉండడమే కాకుండా ఈ నాలుగు జిల్లాల్లోని ఎంపీలు అలాగే కొంతమంది ఎమ్మెల్యేలు ఆ పార్టీకి అదనపు బలంగా మారబోతున్నారు. ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ స్థానాలకు ఎంపీలుగా బీజేపీ నేతలే ఉండడం అలాగే ఈ జిల్లాల్లో ఎక్కువ మంది ఆ పార్టీకి ఎమ్మెల్యేలు ఉండడంతో ఎమ్మెల్సీ సానాన్ని ఎలాగైనా కైవసం చేసుకొని అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసరాలని యోచిస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో ఘోర పరాభవం చెందిన బీఆర్ఎస్ క్రమంగా తన వాణిని పెంచుతూ మళ్లీ పూర్వ వైభవం దక్కించుకునేందు కోసం తంటాలు పడుతోంది. దీనికి అనుగుణంగానే కనీసం ఆస్థిత్వం కాపాడుకునేందు కోసమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ మద్దతుదారులను బరిలో నిలపాలని బీఆర్ఎస్ సిద్ధమవుతోంది.

బీజేపీ నుంచి తెరపైకి సత్యనారాయణ గౌడ్

జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ శోభారాణి భర్త సత్యనారాయణగౌడ్ పేరును గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం కోసం బీజేపీ పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరికొంతమంది బీజేపీ సీనియర్ నేతలు ఆ పార్టీ మద్దతుతో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నప్పటికీ.. అధిష్టానం మాత్రం ఆయన వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. సత్యనారాయణ గౌడ్‌కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రాజకీయ సంబంధాలుండడం, సౌమ్యునిగా నీతివంతమైన పరిపాలన దక్షుడిగా పేరుంది. బలమైన బీ.సీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో అధిష్టానం ఆయన అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకోవచ్చని అంటున్నారు. అలాగే సత్యనారాయణ గౌడ్‌కు కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మెదక్ జిల్లాలో సైతం పెద్దసంఖ్యలో బంధువులు, మిత్రులు ఉండడమే కాకుండా పాత పరిచయస్తులు, అప్పటి పోస్టుగ్రాడ్యుయేట్ క్లాస్‌మేట్స్ ఎక్కువ సంఖ్యలో ఉండడం కలిసి రావచ్చని అంటున్నారు.

కాంగ్రెస్ నుంచి ఆశావహులు

కాంగ్రెస్ పార్టీ తరపున కూడా పలువురు ఆశావహులు ఇప్పటికే పరోక్ష ప్రచారాన్ని జిల్లాలో ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ వాయిస్ మేసేజ్ ప్రచారాన్ని ఇప్పటికే హోరెత్తిస్తున్నారు. అలాగే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి నరేందర్‌రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ ప్రచారాన్ని సైతం మొదలుపెట్టారు. దీనికి తోడు ప్రసన్నకుమార్‌లతో పాటు తదితరరులు సైతం కాంగ్రెస్ మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సైతం అధిష్టానం ఆదేశిస్తే తిరిగి పోటీ చేసేందుకు కూడా సిద్దంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై ఆసక్తి

ఇదిలా ఉండగా ఈ సారి జరగబోయే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొందరు ముమ్మర ప్రయత్నాలు పెట్టారు. ఇందులో భాగంగానే సీపీఎస్ సంఘ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఈ సారి టీచర్స్ ఎమ్మెల్సీగా బరిలో నిలవబోతున్నారు. ఈయనకు తోడుగా పీఆర్‌టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గాలి హర్షవర్ధన్‌రెడ్డి సైతం బరిలో నిలిచే అవకాశాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా గాలి హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయనకు ఆ పార్టీ కూడా మద్దతునిచ్చే అవకాశం ఉందంటున్నారు. వీరితో పాటు మరికొంతమంది టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. మొత్తానికి కొద్ది రోజుల్లో జరగబోయే టీచర్స్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాల్లో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించనున్నాయని అంటున్నారు.

బాసరలో దసరా వేడుకలు ప్రారంభం

- వేదపండితుల శాస్త్రోక్తంగా అంకురార్పణ
- మొదటిరోజు శైలపుత్రి



ఉత్సవాలకు అంకురార్పణ పూజలు.. శైలపుత్రి దేవీగా అమ్మవారు

బాసర, అక్టోబర్, 3: బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు, ఆలయ అర్చకుల మంత్రోశ్చరణాలతో శాస్త్రోక్తంగా వేడుకలకు అంకురార్పణ చేశారు. అమ్మవారికి విశిష్ట అభిషేక పూజ జరిపి అలంకరించారు. చివరిరోజు వరకు అమ్మవారికి అభిషేకం జరుగదు. మొదటిరోజు అలంకరణలోనే తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిస్తారు. ఈ నవరాత్రి ఉత్సవాల రోజుల్లో పురుషులు చొక్కావిప్పి అమ్మవారిని దర్శించుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ ఇది సంప్రదాయంగా వస్తుంది. ఎంతటి ప్రముఖులైన ఈ నియమం పాటించాల్సి ఉంటుందని ఆలయ పండితులు తెలిపారు. ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం వరకు గణపతి పూజ, మంత్రపుష్పం, స్వస్తి పుణ్యాహవచనము, ఋత్విగ్వరణ పూజలు పండితులు నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభ పూజల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్, ఆలయ ఈవో విజయ రామరావు, చైర్మన్ శరత్ పాఠక్ పాల్గొన్నారు.

దసరా నవరాత్రి మహోత్సవాల్లో మొదటి రోజు సరస్వతి అమ్మవారు శైలపుత్రిదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గంగమ్మ చెంతకు పోచమ్మ రాక

- శని, ఆదివారాల్లో గంగనీళ్ల జాతర
- ఏర్పాట్లు పూర్తి



సాంగ్వి గంగ పోచమ్మ తల్లి

దిలావర్‌పూర్, అక్టోబరు 3 : మండలంలోని సాంగ్వి, దిలావర్‌పూర్‌లలో అడెల్లి పోచమ్మ గంగనీళ్ల జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహా పోచమ్మ తల్లి సన్నిధి అడెల్లి నుంచి శనివారం అమ్మవారి ఆభరణాల మూటతో వేలాది మంది భక్తులు పాదయాత్రగా మండలంలోని మాడెగాం, దిలావర్‌పూర్, బన్సపల్లి, కంజర్, మల్లాపూర్ గ్రామీల మీదుగా సాంగ్వి గ్రామానికి చేరుస్తారు. గ్రామంలోని గంగ పోచమ్మ ఆలయంలో అమ్మవారి ఆభరణాల మూటను భద్రపరుస్తారు. వేలాది మంది భక్తులు శనివారం రాత్రికి సాంగ్వి గ్రావనిక చేరుకుంటారు. తెల్లవారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆదివారం తెల్లవారు జామున అమ్మవారి ఆభరణాల మూటను గోదావరి నదీమ తల్లి చెంతకు తీసుకెళ్తారు. గోదావరి పవిత్ర జలాలతో పోచమ్మ తల్లి ఆభరణాలను శుద్ధి చేస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం తిరిగి గ్రామంలోని గంగ పోచమ్మ ఆలయానికి తీసుకువచ్చి పూజలు చేస్తారు. భక్తులకు రెండు గంటల పాటు దర్శించుకునేందుకు అనుమతిస్తారు. తిరిగి అమ్మవారి ఆభరణాల మూటతో వేలాది మంది భక్తులు, అమ్మవారి పూనకంతో శివసత్తులు వెంట రాగా తిరిగి మల్లాపూర్, కంజర్, బన్సపల్లి, దిలావర్‌పూర్, మాడెగాం గ్రామాల మీదుగా అమ్మవారి సన్నిధి అడెల్లి చేరుస్తారు. అయితే ఆయా గ్రామాల్లో అమ్మవారికి ఘనంగా స్వాగతం పలుకుతారు. పసుపు, కుంకుమలు చల్లి, కొబ్బరి కాయలు కొట్టి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జాతర ప్రశాంతంగా జరిగేందుకు వివిధ వర్గాలతో ఎస్సై సందీప్, సీఐ రామకృష్ణ పీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు.



ఆల్ఫోజోలంను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ఆల్ఫోజోలం, క్లోరోహైడ్రేడ్ పట్టివేత

- 3.3 కిలోల ఆల్ఫోజోలం, 720 కిలోల క్లోరో హైడ్రేడ్ స్వాధీనం
- రూ. 43 లక్షల విలువైన సరుకుగా అంచనా
- ఒకరి అరెస్టు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 3 : పది గ్రాముల ఆల్ఫోజోలంతో వంద పెట్టెల కల్తీకల్లు తయారు చేయవచ్చు. ఒక కిలో ఆల్ఫోజోలం ధర పైసా రెండు పైసలు కాదండి ఏకంగా ఖరీదు రూ.10 లక్షల పైన ఉంటుంది. ఈజీ మనీ సంపాదించాలంటే ఏదో ఒక అక్రమమార్గంలో నడువాలని అక్రమార్కులు బావిస్తారు. దశాబ్దకాలంగా నిర్మల్‌కు ప్రాంతానికి చెందిన గంధం శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి రాజస్థాన్, సోలాపూర్ ప్రాంతాల నుంచి రూ.లక్షలు పెట్టుబడిగా పెట్టి రూ. కోట్లు గడించడానికి కల్తీ కల్లు తయారీ అధినేత గంధం శ్రీనివాస్‌గౌడ్ నిర్మల్ పట్టణంలోని శాంతినగర్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులకు పట్టుబడ్డాడు. రూ.43 లక్షల విలువ చేసే ఆల్ఫోజోలం, క్లోరో హైడ్రేట్‌తో ఎక్సైజ్ పోలీసులకు చిక్కడం నిర్మల్‌లో సంచలనానికి తెర లేపింది. వివరాల్లోకి వెళ్తే... ప్రభుత్వం నిషేధించిన, ఎన్‌డీపీఎస్‌లో చేర్చబడిన ఆల్ఫోజోలం, క్లోరో హైడ్రేడ్‌లను రాజస్థాన్, సోలాపూర్ నుంచి తక్కువ ధరలకు తెప్పించి వివిధ ప్రాంతాల్లోని వారికి కల్తీ తయారీకి అమ్మకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్న గంధం శ్రీనివాస్‌గౌడ్ చరిత్ర మొత్తం నేర చరితగా ఉంది. 2016 నుంచి 2024 వరకు వివిధ ప్రాంతాల్లో ఎనిమిది కేసులు శ్రీనివాస్ గౌడ్‌పై నమోదు చేశారు. చివరకు పీడీయాక్ట్ కూడా పెట్టారు. అయినా చేస్తున్న అక్రమ వ్యాపారాన్ని వదులుకోలేక ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం లీడర్ ప్రదీప్ రావుకు ఆల్ఫోజోలం, క్లోరో హైడ్రేడ్‌తో పట్టుబడ్డాడు. నిర్మల్‌లోని ద్వారకా నగర్‌లోని శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో 3.3 కిలోల ఆల్ఫోజోలం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ తయారు ఆల్ఫోజోలంతో పాటు క్లోరోహైడ్రేడ్ వాడుతారు. శ్రీనివాస్‌గౌడ్‌ను క్లోరోహైడ్రేడ్ కోసం విచారించగా శాంతినగర్‌లోని గోదాంలో ఉందని సమాచారం ఇచ్చాడు. గోదాం తెరిచి చూస్తే అందులో 720 కిలోల క్లోరోహైడ్రేడ్ లభించింది. వీటిని ఎక్కడి నుంచి తెప్పిస్తున్నావని నిందితుడిని విచారించగా సోలాపూర్ రూప్‌సింగ్ నుంచి ఆల్ఫోజోలం, రాజస్థాన్‌లోని శ్రీను అలియాస్ బాయి అనే వ్యక్తి నుంచి క్లోరోహైడ్రేడ్‌ను తెప్పిస్తున్నట్లు శ్రీనివాస్ అంగీకరించాడు. ఈ ఇద్దరిపై కూడా కేసు నమోదు చేసినట్లు ప్రదీప్ రావు తెలిపారు. ఆల్ఫోజోలం, క్లోరో హైడ్రేడ్‌ను పట్టుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాకర్‌రెడ్డి అభినందించారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
నిర్మల్ - 99854 03060
భైంసా - 81258 56776
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశం



ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జిల్లా అధికారులు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 3 : వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డిలతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాకాలపు సీజన్ నుంచే సన్నరకపు వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. సన్నపు, దొడ్డు రకాల వరి ధాన్యాల సేకరణకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యపు సంచులపై కొనుగోలు కేంద్రాలకు సంబంధించి కోడ్ నెంబర్‌ను నమోదు చేయాలని, కేంద్రాలలో తేమ, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 500ల రూపాయల బోనస్‌కి సంబంధించి రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గతంలో వంద శాతం సీఎంఆర్‌ను పూర్తి చేసిన మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని అప్పగించాలన్నారు. రైతులందరూ ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యపు సంచుల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రానున్న రెండు రోజుల్లో డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ధ్రువ పత్రాల పరిశీలన అత్యంత పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్‌లో కేంద్రాలకు ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం అక్రమ రవాణా జరగకుండా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల వద్ద త్రాగునీరు. టెంటు, లైటింగ్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్‌వో కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలి

- రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ వెంకటయ్య



మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, వేదికపై జిల్లా అధికారులు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 3 : ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి అట్రాసిటీ కేసులు, వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం మంజూరైన నిధులు, వినియోగించిన నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నమోదు కేసుల విషయంలో త్వరితగతిన దర్యాప్తును పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు పోలీసులు అండగా నిలవాలన్నారు. నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ మరమ్మతులకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో పాఠశాల విద్యలో ఉత్తమ ఫలితాలు రాబట్టేలా కృషి చేసినందుకు గాను కలెక్టర్, విద్యాశాఖ అధికారులను ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సమావేశం అనంతరం కమిషన్ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్, ఎస్పీలు సన్మానించారు. రాష్ట్రంలో పాఠశాల విద్యను ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన డీఈవో రవీందర్‌రెడ్డిని కమిషన్ చైర్మన్, సభ్యులు సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్, రాంబాబు నాయక్, శంకర్, లక్ష్మీనారాయణ, నీలాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజేశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

- పైలెట్ ప్రాంతాల్లో అధికారుల పర్యటన

నిర్మల్ అర్బన్, అక్టోబరు 3 : బహుళ ప్రయోజనాలను అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్మల్ జిల్లాలో గురువారం ప్రారంభమైంది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పట్టణంలోని చింతకుంట వాడ, నిర్మల్ మండలంలోని డ్యాంగాపూర్ గ్రామాలను ఇప్పటికే ఎంపిక చేశారు. అయితే ఈ రెండు ప్రాంతాల్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఇంటింటా పర్యటించి ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించిన వివరాలను సేకరించారు.

ఉమ్రా యాత్ర ముగించుకుని వచ్చిన యాత్రికుడికి సన్మానం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 3 : ఉమ్రా యాత్ర ముగించుకొని వచ్చిన కాంగ్రెస్ నాయకుడు అజహర్ హుస్సేన్‌ను గురువారం ఆ పార్టీ నాయకులు సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్, మైనారిటీ అధ్యక్షుడు జునైద్ మెమన్, కౌన్సిలర్ ఇమ్రానుల్లా, మతిన్, మాజీ కౌన్సిలర్ ఏనుగు ప్రవీణ్, పుప్పాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య



సోన్, అక్టోబరు 3 : మండలంలోని న్యూ బొప్పారం గ్రామానికి చెందిన శివరాత్రి రవి(33) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొన్ని సంవత్సరాల నుంచి మద్యానికి బానిసై ఎలాంటి పనికి వెళ్లకుండా మద్యం తాగుతూ తిరుగుతుండేవాడు. గురువారం రోజు ఉదయం బయటకు వెళ్లి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. ఇంటి వెనకాల గల రేకుల షెడ్డులో కూర్చొని అక్కడే ఇనుప రాడుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుడి తండ్రి పోశెట్టి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోన్ ఎస్‌హెచ్‌వో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. మృతుడికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

అవాస కేంద్రానికి సైనికుడి చేయూత

భైంసా, సెప్టెంబరు 3 : పట్టణంలోని గోకుల్‌నగర్ కాలనీలో నిరాశ్రిత బాలుర అవాస కేంద్రానికి లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన సైనికుడు దేవేందర్‌రెడ్డి చేయూతనిచ్చాడు. శ్రీనగర్‌లో సైనికుడిగా విధులు నిర్వహిస్తున్న దేవేందర్‌రెడ్డి గురువారం తన కూతురు హిమన్షురెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అవాసంలోని 31 మంది విద్యార్థులకు దసరా పర్వదిన కానుకగా కొత్త దుస్తులు అందించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం 6 ఫ్యాన్లు అందించి నిర్వాహణ వ్యవస్థకు తన వంతుగా సహాయం అందించారు. తన సతీమణి రమలతతో కలిసి అవాసానికి వచ్చిన సైనికుడు దేవేందర్ రెడ్డి తన కూతురు హిమన్షు జన్మదిన వేడుకలను అక్కడే జరుపుకొని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇందులో అవాస నిర్వాహకులతో పాటు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి సావ పండరితో పాటు పలువురు పాల్గొన్నారు.

లింబా (కే)లో ఒకరి ఆత్మహత్య



రమేష్ మృతదేహం

కుంటాల, అక్టోబర్, 3 : మండలంలోని లింబా (కే) గ్రామానికి చెందిన బోరిగాం రమేష్ (42) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై భాస్కరాచారి తెలిపారు. కుటుంబీకులు, ఎస్సై కథనం మేరకు రమేష్ ఆర్థిక ఇబ్బందుల వలన గత కొంత కాలంగా మద్యానికి బానిసై బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. మృతుని భార్య సంతోషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

వేతనాల కోసం కార్మికుల సమ్మె



సమ్మెలో పారిశుద్ధ్య కార్మికులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 3 : గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంపై నిర్మల్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గురువారం సమ్మె చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ... వేతనాలు అందక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చెల్లించాలని డిమాండ్ చేశారు.

సజావుగా డీఎస్సీ ధ్రువ పత్రాల పరిశీలన

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 3 : డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన గురువారం సజావుగా సాగింది. థామస్ స్కూల్‌లో నిర్వహిస్తున్న పరిశీలన కేంద్రాన్ని డీఈవో రవీందర్‌రెడ్డి సందర్శించారు. ఒరిజినల్ ధ్రువపత్రాలు నిశితంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. అభ్యర్థులు తమకు కేటాయించిన గదులలో ధ్రువపత్రాలు పరిశీలన చేయించుకోవాలన్నారు.

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర వాదేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
...

హిందీ వెర్షన్

విజయవంతమైన 2వ వారం


MASS JATHARA



వరంగల్	శివరామకృష్ణ - వేములవాడ	మనోజ్ - దేవరకొండ
రాధిక ఎ/సి - వరంగల్	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	శ్రీనివాస - చౌటుప్పల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీనివాస - చొప్పదండి	అచ్చిరెడ్డి 70 - హాలియా
ఎస్‌2 ఎ/సి - వరంగల్	రాజశ్రీ సినిమా - రాయకల్	వెంకటేశ్వర - తిరుమలగిరి
అమృత 70 - హన్మకొండ	**నిజామాబాద్**	సుజన 70 - చిట్యాల
శ్రీదేవి - హన్మకొండ	లలిత మహల్ - నిజామాబాద్	వెంకటేశ్వర - వలిగొండ
సూర్య క.మం. - మహబూబాబాద్	విజయ - నిజామాబాద్	లక్ష్మి - యాదగిరిగుట్ట
దేవి 70 - జనగాం	గీత - నిజామాబాద్	లక్ష్మి 70ఎంఎం - మాల్
భవాని 70 - కాజీపేట్	వేణు - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
జయశ్రీ - నర్సంపేట్	సినిమాస్ - ఆర్మూర్	MRR సాయిరాం - పోచంపల్లి
ఊర్వశి - భూపాలపల్లి	వి.శాంతి - కామారెడ్డి	సత్యనారాయణ - చండూర్
రామకృష్ణ - తొర్రూర్	వెంకటేశ్వర - బోధన్	పద్మావతి పి.పా - దామరచర్ల
లక్ష్మి ఎ/సి - మరిపెడ	మహేశ్వరి - బాన్సువాడ	తారా సినిమా - మోత్కూర్
తిరుమల ఎ/సి - ములుగు	బృందావన్ - ఆర్మూర్	**ఆదిలాబాద్**
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల	పరమేశ్వర - బిచుకుంద	నటరాజ్ - ఆదిలాబాద్
సూర్య క.మం. - నెక్కొండ	సుదర్శన్ - భీంగల్	జెమిని - మంచిర్యాల
తిరుమల 70 - పాలకుర్తి	వెంకటేశ్వర - పిట్లం	శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ 70 - హుసన్‌పర్తి	లక్ష్మి 70 - ఎల్లారెడ్డి	తిరుమల - నిర్మల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	వెంకటేశ్వర - దర్పల్లి	బాలాజీ - బెల్లంపల్లి

...

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినీటౌన్ - మియాపూర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఎస్‌2 సోమ - మల్లాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	స్కై మాల్ - సనత్‌నగర్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinepolis సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00am
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am

...

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.50pm	

వెంకటరామ - వరంగల్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	పూర్ణిమ - రాయచూర్
PVR వేణుమాల్ - నిజామాబాద్	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి	మంజునాథ్ - సింధనూర్

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

గుడిహత్నూర్, అక్టోబరు 3: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి ఇంటి వివరాల సర్వే పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ సీఈవో, పర్యవేక్షణ అధికారిణి కాలందిని అన్నారు. డిజిటల్ కార్డు ప్రక్రియలో భాగంగా పైలేట్ ప్రాజెక్టు కింద మండలంలోని గోండ్ హర్కపూర్ ఎంపిక కావడంతో గురువారం సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్‌కార్డులు అందించడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలకు సాధ్యమైనంత మేలు చేయాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకొచ్చిందని వెల్లడించారు. అత్యంత ప్రాధాన్యం ఉన్న ఈ కార్డుల జారీలో పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ఎంపీఈవో మహ్మద్ అబ్దుల్ హై, ఎంపీవో దిలిప్ కుమార్, ఆర్ఐ అరుణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నరసింహారెడ్డి, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల




ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05am	ఏషియన్ రాధిక - కాప్రా 10.10am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.10am	సినిమాస్ - బాలానగర్ 10.30am
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.00pm	సినిమాస్ - చందానగర్ 1.20pm
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am	లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm

ఎస్‌2 ఎ/సి - వరంగల్	బృందావన్ - ఆర్మూర్	భువనేశ్వరి - విజా	వెంకటరమణ - జడ్చర్ల
వేణుమాల్ - నిజామాబాద్	రామ ఎ/సి - వనపర్తి	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	అరుంధతి - గద్వాల్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస - నర్సాపూర్	శ్రీదేవి 70 - కొత్తకోట	మిరాజ్ - రాయచూర్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

నేడే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి (175/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/- 50/-) 11.15,2.15,6.15,9.15

ఇంద్ర వాదేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 2.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శాకుంతరి కాంప్లెక్స్ - ఇసి.ఐ.ఎల్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,6.30	11.15,2.30,6.15,9.45	11.15,2.15,6.15,9.15

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.50,4.35,8.20,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,2.55,6.20,9.45	సినిమాస్ - చందానగర్ 10.20,1.40,7.20,10.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.45,4.35,7.30,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,4.40,7.55,11.10	సినీటౌన్ - మియాపూర్ 11.00,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,4.00,7.20,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,2.15,5.30,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,3.50,7.10,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.50,1.10,4.30,7.50,11.10	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.45,7.55,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,4.00,10.30

...

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00 | సెప్టేషన్ పస్పేషన్ 70 - ఖైరతాబాద్ 3.00pm | వృష్ణ 70ఎంఎం - కాటెదాన్ 2.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,4.25,10.45 | పీవీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.40,10.40
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 9.50,1.00,4.20,7.45,10.45 | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,4.30,7.35,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.40,4.35,7.45,10.55
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.15,7.50,11.10 | ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.25
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40,7.30,10.45
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25,11.10 | ఎంటెలర్ సినీస్క్వేర్ - 1.20,4.25,7.35
PVR గలేరియా - పంజాగుట్ట 4.30,11.05 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30pm | మీరజ్ సినిమాస్ - బాలానగర్ 4.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,11.10 | మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.00pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.00,11.10 | సినీటౌన్ - మియాపూర్ 4.30pm
PVR ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.35pm | రాఘవేంద్ర - మల్కాజిగిరి 5.00pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 7.50pm
INOX నెక్సస్ సత్య - కావాడిగూడ 11.00,7.30 | సికింద్రాబాద్ 1.50,7.45
INOX - కూకట్‌పల్లి 1.00,7.25 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.45
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.10,11.15 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
సి.పి.పి.ఎల్ - మల్కాజిగిరి 4.50,11.10 | శ్రీ షణ్ముఖ - చింతల్ 2.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.25,11.15 | లక్ష్మీకళ - మూసాపేట్ 2.45,6.15,9.40
సుధా - శాలిబండ 10.20pm | - 9.10,12.40,4.10,7.45,11.15
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.05,11.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.40
సత్యం - అమీర్‌పేట్ 10.05,1.05,7.35,10.45 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.20,10.45
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
INOX నెక్సస్ సత్య - కావాడిగూడ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
BGM STUDIO RELEASE

కేటీఆర్‌పై ఉట్నూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

● కేసు నమోదుకు ఆత్రం సుగుణ డిమాండ్


ఉట్నూర్ సీఐకి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ మహిళా నాయకులు సుగుణ

ఉట్నూర్, అక్టోబరు 3: కాంగ్రెస్ పార్టీపై ప్రతీకార, హానికరమైన ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. గురువారం కాంగ్రెస్ మహిళా నాకులతో కలిసి ఉట్నూర్ సీఐ గండికోట మొగిలికి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో సుగుణ మాట్లాడుతూ రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నేరపూరిత కుట్ర, నిరాధారమైన, నిర్లక్ష్యపూరిత ఆరోపణలు కేటీఆర్ చేస్తున్నారని ఆరోపించారు. నవంబరు2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ఓడించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగడాన్ని కేటీఆర్, ఆ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. మహిళలపై, మహిళా మంత్రులపై అనుచిత వ్యాఖ్యలుచేయడం, హైడ్రా విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. రాష్ట్రపాలనలో రాహుల్‌గాంధీ ప్రస్తావన తేవడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనం అన్నారు.మూసి ప్రక్షాళన విషయంలో బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో తప్పుడుప్రచారం చేస్తున్నారని, మూసినది ప్రక్షాళన కోసం ఇంకా డీపీఆర్ రూపొందించలేదన్నారు. దీంట్లో అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అనవసర ఆరోపణలు చేసి మహారాష్ట్రలో జరిగే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను తగ్గించే ఉద్దేశంతో స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ కుట్ర పన్నుతోందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాల్లు రాజవ్వ, కౌసల్య, నీలాబాయి,అన్నపూర్ణ, జాడిమల్లు, కవిత, గౌరుబాయి, సరిత, వరలక్ష్మి, విజయలక్ష్మి, స్వప్న, లక్ష్మి ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి, అక్టోబరు3: ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేటల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో ఇంద్రవెల్లి మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కోరెంగ సు కంట్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, ఆదివాసీ హక్కుల పో రాట సమితి తుడుం దెబ్బ మాజీ మండల అధ్యక్షుడు జుగ్నాక్ భరత్‌ల తోపాటు మండలంలోని పోల్లుగూడ, లింగాపూర్, ఆందుగూడ తదితర గ్రామా లకు చెందిన 60 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరని వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, నాయకులు ఎం.డి.మసూద్, సోమోరే నాగో రావు, సోన్ కాంబ్లే జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపును తనిఖీచేసిన డీఎస్‌వో

ఇంద్రవెల్లి, అక్టోబరు3: మండలకేంద్రంలోని రేషన్‌షాపును గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి మహ్మద్ వాజీద్‌అలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులో బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్‌షాపులో బియ్యం పంపిణీలో ఏవైనా సాంకేతికపరమైన లోపాలుంటే తమదృష్టికి తేవాలని రేషన్‌డీలర్ రాథోడ్‌థౌరు నాయక్‌కు సూచించారు. అలాగే పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులు బియ్యం ఎలా ఉన్నాయి. రేషన్ దుకాణం అందుబాటులో ఉంటుందా అని.. సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి అడిగి తెలుసుకున్నారు.


షాపును తనిఖీ చేస్తున్న డీఎస్‌వో మహ్మద్ వాజీద్ అలీ


రాజ్‌గోపాల్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

డాక్టరేట్ పొందిన రాజగోపాల్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి

ఉట్నూర్, అక్టోబరు3: ఉట్నూర్ ఏజెన్సీ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిన సాడిగే రాజగోపాల్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండిసంజయ్ గురువారం ఘనంగా సన్మానించారు. సంజయ్ తనవద్దకు డాక్టర్ రాజగోపాల్‌ను పిలిపించుకొని సన్మానించి అభినందించారు. అలాగే ఏజెన్సీ ప్రాంత స్థితిగతులను అక్కడి సమస్యలను జైనూర్‌లో జరిగిన అల్లర్ల గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులున్నారు.

సెకెండ్ బెటాలియన్‌లో స్పోర్ట్స్ మీట్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు3: ఆదిలాబాద్‌లోని యాపల్‌గూడలోని టీజీఎస్పీ సెకండ్ బెటాలియన్‌లో గురువారం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని కమాండెంట్ నితికా పంత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా బెటాలియన్ సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు ఏకాగ్రత పెరుగుతుందని కమాండెంట్ పేర్కొన్నారు. పోటీల్లో క్రీడస్ఫూర్తిని చాటాలని అన్నారు.

రేషన్ షాపును తనిఖీచేసిన డీఎస్‌వో

ఇంద్రవెల్లి, అక్టోబరు3: మండలకేంద్రంలోని రేషన్‌షాపును గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి మహ్మద్ వాజీద్‌అలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులో బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో బియ్యం పంపిణీలో ఏవైనా సాంకేతికపరమైన లోపాలుంటే తమ దృష్టికి తేవాలని రేషన్ డీలర్ రాథోడ్‌థౌరు నాయక్‌కు సూచించారు. అలాగే వినియోగదారులను పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులు బియ్యం ఎలా ఉన్నాయి. రేషన్ దుకాణం అందుబాటులో ఉంటుందా అని.. సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి అడిగి తెలుసుకున్నారు.


సర్వేలో నమోదు చేసిన వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు3: ఫ్యామిలీ డిజిటల్‌కార్డుల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని లోహర గ్రామంలో గురువారం అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆకస్మికంగా కలెక్టర్ రాజర్షిషా తనిఖీచేశారు. ఈ సందర్భంగా పైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాంలో ప్రతీ కుటుంబానికి సంబంధించిన అందరి వివరాలు తప్పులు లేకుండా ఇచ్చిన ఫార్మట్‌లో పూరించాలని, ఇంటి యజమానిగా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని అన్నారు. అనంతరం మొబైల్‌లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. నీటి సమస్య ఉందని గ్రామస్థులు కలెక్టర్‌కు తెలపగా నీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, ఎంపీడీవో నాగేశ్వరరావ్, ఎంపీఓ ఆనంద్ పాల్గొన్నారు.

● సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్


వెరిఫికేషన్‌ను ప్రకియను పరిశీలిస్తున్న కలెక్టర్

జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో జరుగుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం పరిశీలించారు. డీఈఓ, సిబ్బందితో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ అభ్యర్థులకు ఎక్కడ, ఎలా వెరికేషన్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలున్నాయా అని తెలుసుకున్నారు.

సర్వేను పరిశీలించిన కమిషనర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు3: ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కోసం అధికారులకు ప్రజలు సహకరించాలని ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండి ఖమర్ అహ్మద్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్.11 రాంనగర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షించారు. ఇంటి యజమానిగా మహిళ పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయాలని అన్నారు.

డీఎస్సీ వెరిఫికేషన్‌కు భారీగా వచ్చిన అభ్యర్థులు

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు3: ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఆదిలాబాద్ లోకాలిటీ ఉన్న అభ్యర్థులు వివిధ కారణాలతో ఆయా జిల్లాలో నివాసిస్తున్నారు. కాగా వెరిఫికేషన్ కోసం సుదూర ప్రాంతాల నుంచి అభ్యర్థులు భారీగా తరలిరాగా సిబ్బంది వారి పత్రాలను పరిశీలించారు. ఈ ప్రక్రియను డీఈఓ ప్రణీత దగ్గరుండి పర్యవేక్షించారు. టోకెన్ సిస్టం ద్వారా ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

బీజేపీలో పనిచేయడం మన అదృష్టం: ఎంపీ

గుడిహత్నూర్, అక్టోబరు3: దేశభక్తి, క్రమశిక్షణ కలిగిన బీజేపీలో పని చేయడం మనందరి అదృష్టమని ఎంపీ గోడం నగేష్ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ సభ్యత్వంతో పాటు బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతీ ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని రాబోయే ఎన్నికలైన సరే పార్టీ గెలుపే లక్ష్యంగా పెట్టుకుని కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు మహేష్ నేత, నాయకులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో బతుకమ్మల నిమజ్జనం


భైంసాలో బతుకమ్మతో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్

భైంసా, అక్టోబర్ 3 : పట్టణంలో గురువారం బతుకమ్మల నిమజ్జనోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. సాయంత్రం వేళలో ప్రారంభమైన బతుకమ్మల నిమజ్జనోత్సవ శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఆయా కాలనీలలోని మహిళలు తమ తమ ఇళ్ళ వద్ద బతుకమ్మలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాలలోని మందిరాలకు బతుకమ్మలతో శోభయాత్రగా తరలి వచ్చారు. అక్కడి కాలనీలోని మహిళలందరూ తమ బతుకమ్మలను ఒకచోట పెట్టి పూజలు జరిపారు. గేయాలు అలపిస్తూ చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టు తిరుగుతూ పూజలు చేపట్టారు. భక్తి శ్రద్ధలతో గౌరీ పూజలు నిర్వహించారు. అటు తరువాత భాజ భజంత్రీలతో, బ్యాండ్ మేళాలలో బతుకమ్మల శోభయాత్ర చేపట్టారు. వివిధ కాలనీల వాసులు గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద


గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద బతుకమ్మ సందడి

పూజలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు.తమ వెంట తీసుకవచ్చిన తినుబండారాలను అక్కడే అరగించి ఇంటికి తిరుగుపయనమయ్యారు. టౌన్ సీఐ గోపినాథ్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ బతుకమ్మల నిమజ్జనోత్సవానికి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది.మధ్యాహ్నం వేళలో అనసూయపవార్ నగర్ కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ చందులాల్ ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మకు ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పెండెపు కాశీనాథ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ నిమజ్జనోత్సవ శోభాయాత్రను ప్రారంభించారు. మున్నూరుకాపు మిత్ర మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి రవి, పెదకాపు గజ్జారాం, ఉపాధ్యక్షులు రావుల పోశెట్టి, కోశాధికారి కార్గాం వినోద్ కుమార్‌ల ఆధ్వర్యంలో సంఘ సభ్యులు గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు స్వాగతం పలికి ఆయా మహిళ మండలిలకు సత్కారం నిర్వహించి జ్ఞాపికలు బహూకరించారు.

ముథోల్‌లో బతుకమ్మ సంబరాలు

ముథోల్, అక్టోబరు 3 : తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని చించాల, ఆష్ట, తరోడా తదితర గ్రామాల్లో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. గునుగు, టేకు పువ్వు, తంగేడు, బంతి రకరకాల పూలను సేకరించి మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. కోలాటాలు, బతుకమ్మ పాటలతో సంబరాలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

కుభీర్‌లో..

కుభీర్, అక్టోబరు 3 : మండల కేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. తీరొక్క పవ్వులతో బతుకమ్మలను పేర్చి వాటిలో గౌరమ్మలను ఉంచి వాటి చుట్టు ప్రదక్షిణలు వేశారు. అనంతరం గ్రామాల్లోని విధుల గుండా శోభయాత్రగా వెళ్లి చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.


ముథోల్‌లో బతుకమ్మ సంబరాలను జరుపుకుంటున్న దృశ్యం

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేకు శ్రీకారం



భైంసా, అక్టోబరు 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం గాను గురువారం సర్వే ప్రారంభమయ్యింది. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన భైంసా మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు పరిధిలో అర్‌డీవో కోమల్ రెడ్డి కుటుంబ వివరాల సేకరణ సర్వేకు శ్రీకారం చుట్టారు. ఉదయం వేళలో వార్డు పరిధిలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ అధికారులు, సర్వే సిబ్బందితో కలిసి పలు ఇళ్లకు వెళ్లి ఆయా కుటుంబాల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా అర్‌డీవో కోమల్ రెడ్డి మాట్లాడుతూ సర్వే సిబ్బందికి వార్డు వాసులందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐదు రోజుల పాటు సర్వే సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించి ఒకే చోట క్రోడీకరించనున్నారని పెర్కొన్నారు.మహిళ పేరుతో జారీ చేసే కొత్త డిజిటల్ కార్డు కోసం సర్వే సిబ్బంది అడిగిన పూర్తి వివరాలు అందించాలని సూచించారు. సర్వే సిబ్బంది లోపాలకు తావులేకుండా వివరాలను నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని పేర్కొన్నారు.

కొలువు తీరిన దుర్గామాతలు


భైంసాలోని గణేష్‌నగర్‌లో ప్రతిష్ఠాపన పూజ

భైంసా, అక్టోబరు 3 : పట్టణంలో గురువారం దుర్గాదేవి నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో 30 పైగా దుర్గామాత విగ్రహలను ప్రతిష్ఠించారు. ఉదయం వేళలో వివిధ ప్రాంతాలు, ఆలయాల నుంచి దుర్గాదేవి విగ్రహలను శోభాయాత్ర ద్వారా ప్రతిష్ఠాపన మండలిల వద్దకు తీసుకవచ్చారు. శోభయాత్రలో మహిళలు మంగళహారతులతో ముందు నడువగా భక్తులు గేయాలు ఆలపిస్తూ భజనలు చేపట్టారు పండితులు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. దుర్గామాత మండలిల వద్ద ఏఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



ఖానాపూర్, అక్టోబరు 3 : శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం మొదటి రోజు డప్పు చప్పుళ్లతో, మంగళహారతులతో భక్తులు అమ్మవారిని ఎదుర్కొని మండపాలలో కొలువుదీర్చారు. తొలి రోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నవ రాత్రుల పాటు దుర్గాదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచేందుకు పలువురు భవాని దీక్షలు స్వీకరించారు.




మామడ, అక్టోబరు 3 : మండలంలోని పొన్కల్, నల్లుర్తి, మామడతో పాటు పలు గ్రామాల్లో గురువారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పొన్కల్ పురాతన ఆలయం అయినటువంటి వెంకటేశ్వర స్వామి, పోనకంటి గోదాదేవి సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపినట్లు ఆలయ అర్చకులు ఎం. రామచంద్రాచార్యులు, విజయసారథి తెలిపారు.



ముథోల్, అక్టోబరు 3 : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు వివిధ గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం రోజున కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. అలాగే మండ లంలోని కారేగాం ఎల్లమ్మదేవి ఆలయంలో, చించాల గ్రామంలోని పెద్దమ్మ దేవి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజలు చేసి ఘట స్థాపన చేశారు.

కుభీర్, అక్టోబరు 3 : మండల కేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అమ్మవారు నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు అందుకోనున్నారు.

కుంటాల, అక్టోబర్, 3: కుంటాల మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే అన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేకపూజలు నిర్వహిస్తూ అమ్మవారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పిస్తూ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగనున్నాయి.







- అధికారులు, వ్యాపారులతో సమీక్ష సమావేశం
- ఈసారి క్వింటా పత్తి మద్దతు ధర రూ.7521
- దసరా తర్వాత పత్తి కొనుగోళ్లకు అవకాశం
- దిగుబడులపైనే అన్నదాతల ఆశలు

పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం!

• పత్తిని కొనుగోలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

• మార్కెట్‌కు తరలించిన పత్తి (ఫైల్)

ఆదిలాబాద్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అధికంగా సాగయ్యే పత్తి పంట కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. గతంలో తలెత్తిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈసారి అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈయేడు సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 4 లక్షల 35 వేల ఎకరాలలో పత్తి పంట సాగైంది. దీంతో 27లక్షల వరకు పంట దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించిన ప్రస్తుతం నీటితడులు అందక పత్తి పంట వాడుముఖం పడుతోంది. దీంతో దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందంటున్నారు. గురువారం కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రైతు సంఘాల నేతలు, వ్యాపారులు హాజరయ్యారు. దాదాపుగా దసరా పండుగ తర్వాత పత్తి కొనుగోళ్లను ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. అనుకున్నట్లుగానే వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఈ నెల 20 తర్వాత కొనుగోళ్లను ప్రారంభించే అవకాశం కన్పిస్తోంది. గతేడు క్వింటా మద్దతు ధర రూ.7020 కాగా ఈసారి మరో రూ.501 మద్దతును పెంచి రూ.7521 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్రస్తుతం బయట మార్కెట్‌లో క్వింటా పత్తి రూ.6800 నుంచి రూ.7వేల వరకు ధర పలుకుతోంది. పంట చేతికి రాగానే పత్తి ధరలు పడిపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.

• మద్దతు ధర రూ.7521

ఈసారి క్వింటా మద్దతు ధర రూ.7521గా ప్రభుత్వం నిర్ణయించింది. గతేడుతో పోల్చుకుంటే ఈ సారి రూ.501 అధికంగా ధర పలుకనుంది. గతంలో మాదిరిగానే జిల్లావ్యాప్తంగా 10 కొనుగోళ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అయితే బయట మార్కెట్లో మద్దతు ధర కన్న తక్కువ ధర పలుకడంతో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం తప్పనిసరిగా మారింది. గురువారం వరంగల్ మార్కెట్‌లో రూ.6800, జమ్మికుంట మార్కెట్‌లో రూ.6900, ఖమ్మం మార్కెట్‌లో రూ.7011 ధర పలికింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 2 కేంద్రాలు, బోథ్, సోనాల, నేరడిగొండ, పొచ్చెర, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, బేల, జైనథ్ మండలాల్లో సీసీఐ పది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం కన్పిస్తోంది. అయితే సీసీఐ విధించే పలు రకాల నిబంధనలతో అందరికి మద్దతు ధర దక్కడం అనుమానంగానే కన్పిస్తోంది.

• ఇబ్బందికరంగా తేమ నిబంధనలు

సీసీఐ నిబంధనల ప్రకారం 8నుంచి 12శాతం మాత్రమే తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇంత కన్న ఎక్కువ శాతం తేమ ఉన్నట్లయితే ధరలో కోత విధిస్తారు. కొన్ని సందర్భాల్లో సీసీఐ పత్తిని కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తోంది. ఇప్పటికే తేమ విషయమై మార్కెటింగ్‌శాఖ అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఈసారి పత్తికి మంచి ధర పలుకుతుందని ఆశపడుతున్న తేమ శాతంతో వ్యాపారులు భారీగా కోత పెట్టే అవకాశం ఉందని అన్నదాతలు వాపోతున్నారు. రైతుల్లో తేమ శాతంపై అధికారులు ముందస్తు అవగాహన కల్పించక పోవడంతోనే రైతులు తేమను పట్టించుకోకుండా పత్తిని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తూ నష్టపోతున్నారు. దీంతోనే ప్రతీఏటా వివాదాలు తలెత్తుతున్నాయి. అయితే రైతులు మాత్రం దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ అధికారులు, కొంత మంది ప్రైవేట్ పత్తి వ్యాపారులు సిండికేటుగా మారి నాణ్యత విషయంలో రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

• కొనుగోళ్లపై అభ్యంతరాలు

ప్రతీయేటా జిల్లాలో పత్తి కొనుగోళ్లపై అభ్యంతరాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేశవ్యాప్త మార్కెట్‌లలో రైతులు తమ పంట దిగుబడులను అమ్ముకునేందుకు కేంద్ర ప్రభుత్వం నామ్ విధానం ద్వారా కొనుగోళ్లను చేపట్టేందుకు అవకాశం కల్పించింది. కానీ జిల్లాలో నామ్ విధానం అమలుకు నోచుకోవడం లేదు. గత మూడేళ్లుగా అంతంత మాత్రంగానే కొనుగోలు జరుపడం తరుచూ సాంకేతిక ఇబ్బందులు ఎదురుకావడంతో అధికారులు నామ్ విధానానికి స్వస్తి పలికారు. దీంతో నామ్ కొనుగోలు కేంద్రం మూతబడి కన్పిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెట్ (నామ్) విధానంతో పత్తిపంటను కొనుగోలు చేసి రైతులకు నేరుగా కాకుండా ఆన్‌లైన్ విధానంలో చెల్లింపులు చేయాల్సి ఉండగా నేరుగానే పంట డబ్బులను చెల్లిస్తూ వస్తున్నారు. దీంతో పలు రకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గతంలో ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయక పోవడంతో కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో బినామీ రైతుల పేరిటా వ్యాపారులు పత్తి విక్రయాలను చేపట్టే అవకాశం ఉంటుంది.





పత్తి కొనుగోళ్లపై మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు: కలెక్టర్

ఆదిలాబాద్‌అర్బన్, అక్టోబరు3: పత్తికొనుగోళ్ల కోసం పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యేలు పాయలశంకర్, అనిల్‌జాదవ్, వెడ్మబొజ్జు పటేల్, ఎస్పీ గౌస్‌ఆలం, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులు, రైతుసంఘాల నాయకులు, జిన్నింగ్ యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జరిగినవి పునరావృతం కాకుండా ఈసారి పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల కోసం అన్నిఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పత్తిపంట కనీస మద్దతు ధర క్వింటాకు రూ.7521, నాణ్యత ప్రమాణాలు పాటించి 8శాతం తేమ మించకుండా పత్తిని కొనుగోలుకేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోలుకేంద్రాలు ఆదిలాబాద్‌అర్బన్, రూరల్, బోథ్‌లో సోనాల, నేరడిగొండ, పొచ్చెర, ఇంద్రవెల్లిలో ఇంద్రవెల్లి, నార్నూర్, ఇచ్చోడలో ఇచ్చోడ, జైనథ్‌లో బేలలో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కౌలు రైతులకు, వ్యవసాయ విస్తరణ అధికారి కౌలు రైతు వివరాలు, అలాగే కౌలు రైతుకు పత్తిని విక్రయించడానికి అధికారం ఉందని నిర్ధారిస్తూ భూమి యజమాని సమాచారంతో కూడిన నిర్దిష్ట ధృవీకరణ పత్రాన్ని జారీచేస్తారు. విక్రయం ద్వారా వచ్చినమొత్తాన్ని కౌలు రైతులకు ఆన్‌లైన్ బదిలీల ద్వారా మాత్రమే చెల్లిస్తామన్నారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా అన్నిసదుపాయాలు కల్పించాలని, రైతుల కోసం కేంద్రాలలో భోజన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.



పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు

కొలువుదీరిన దేవీమాత ప్రతిమలు

బోథ్, అక్టోబరు3: మండల కేంద్రంలో దుర్గామాత మండపంలో గురువారం సాయంత్రం దుర్గాదేవిని ప్రతిష్ఠించారు. అంతకుముందు గ్రామంలోని ప్రధాన వీధులగుండా దుర్గామాత విగ్రహాన్ని మండపం వద్దకు తీసుకువచ్చారు. శోభాయాత్రలో యువకులు, పిల్లలు నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు. కాగా సూర్యనగర్, సాకేర గ్రామంలో గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు చేతబట్టి ముందు నడవగా విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో యువకులు, భక్తులు, గ్రా మపెద్దలు పాల్గొన్నారు.



ఊరేగింపుగా మండపానికి చేరుకుంటున్న దుర్గమాత

• ప్రారంభమైన భవానీ దీక్షలు

దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలో భారీ సంఖ్యలో భక్తులు దీక్షలు చేపట్టారు. గతంలో కంటే ఈసారి మాలధారణలో భక్తులు పాల్గొంటున్నారు. మండలంలోని దన్నూర్, కౌటా (బి), పొచ్చెర, సోనాల గ్రామాల్లో యువకులు మహిళలు దీక్షలో పాల్గొంటున్నారు. నవరాత్రులు ముగిసేంత వరకు భక్తులు నిరాహార దీక్షలో ఉంటారు. ఏటేటా భక్తులు సంఖ్య పెరుగుతూ వస్తోంది.



బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు

కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నేరడిగొండ, అక్టోబరు3: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి డీజే సౌండ్లతో ఆడిపాడారు. విద్యార్థినులు బతుకమ్మ చుట్టూ కోలాటాలు చేస్తూ సందడి చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో స్వామి విద్యార్థినులకు పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శలానా తర్నమ్‌తోపాటు అధ్యాపకురాళ్లు సుజాత, అధ్యాపకులు ఉన్నారు.

• ఉట్నూర్‌లో..

ఉట్నూర్: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం దుర్గానవరాత్రులు ప్రారంభించుకొంటున్న వేల కళాశాలకు చెందిన విద్యార్థినిలు, అధ్యాపకురాళ్లు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ ధనరాజ్, ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జీ చేర్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యార్థులలో బతుకమ్మలు పూలతో పేర్చి ఆటలు ఆడారు.

• బోథ్‌లో..

బోథ్: మండలకేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.

సంక్షిప్త సమాచారం

బతుకమ్మ మా పండుగ కాదు

• మేం జరుపుకోబోమని గ్రామస్థుల తీర్మానం

బోథ్, అక్టోబరు3: బతుకమ్మ పండుగ ఆదివాసీల సంబంధించినది కాదని, ఆ పండుగను ఇకపై ఏ గ్రామంలోనూ జరుపుకోబోమని ఆదివాసీ గ్రామపెద్దలు తీర్మానించారు. బతుకమ్మ పండుగ తమ సంస్కృతికి సంబంధించినది కాదని, అందుకు ఆదివాసీ ఎవరూ ఈ పండుగను జరుపుకోవద్దని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ మాజీ డైరెక్టర్ ఎం.భూమన్న, అమృతరావు పటేల్, దేవారిజైతూ మహాజన్, మదన్‌తో పాటు రాముడు, పురుషోత్తం, శ్రీను, వెంకట్, మోహన్, విఠల్, అనిల్‌లు ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మావల, అక్టోబరు3: మండల కేంద్రంలోని చిలుకూరు గార్డెన్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. మావల పరిసరాల్లో భిక్షాటన చేసే వ్యక్తిగా గుర్తించామని, అతడికి సుమారుగా 50 ఏళ్ల ఉంటాయని పేర్కొన్నారు. మృతదేహాన్ని రిమ్స్‌లో భద్రపరిచామని, సంబంధికులు ఎవరైనా వస్తే అప్పగిస్తామని తెలిపారు.

హైమాస్ లైట్ల ఏర్పాటుకు స్థల పరిశీలన

బోథ్, అక్టోబరు3: సోనాల గ్రామంలో మంజూరైన హైమాస్ లైట్ల ఏర్పాటు కోసం గురువారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్‌తో పాటు గ్రామస్తులు స్థలాన్ని పరిశీలించారు. ఎంపీపీ నిధుల నుంచి మంజూరైన నిధులతో ఏర్పాటు చేస్తున్నారు. స్థలాన్ని బుద్ధ విహార్‌తోపాటు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని నిర్వహించినట్లు ఎంపీపీ తెలిపారు. ఆయనవెంట ఉపాధ్యాయులు పోస శ్రీనివాస్, ఆర్.మధుసూదన్, అభిలాష్ శ్రీకాంత్‌లు ఉన్నారు.

డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అవగాహన

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు3: చట్టాలపై అవగాహన ఉండాలని ఆదిలాబాద్ డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని పెన్షనర్ భవనంలో లీగల్ అవర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నగేష్, పెన్షనర్లు పాల్గొన్నారు.

'యువతకు ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం'

తలమడుగు, అక్టోబరు3: యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెంది షేర్ల అఖిల్ ఎస్జీటీ ఉపాధ్యాయ ఉద్యోగానికి సెలెక్ట్ అయి జిల్లాలోనే ఆరవ ర్యాంకు సాధించినందుకు మాజీ జడ్పీటీసీ బరంపూర్ గ్రామస్తులతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్, గ్రామస్థులు కె.ప్రతాప్, నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పీఆర్టీయూ నూతన కమిటీ సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు3: ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ నూతన కమిటీ సభ్యులు బుధవారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ర్టీయూ జిల్లా అధ్యక్షులు కృష్ణకుమార్, జిల్లా కార్యదర్శి నరసింహ స్వామి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి

• ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబరు3: ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని 182మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందిస్తూ వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు పడే బాధలు తనకు తెలుసన్నారు. ప్రభుత్వం చెక్కుల బదులు నేరుగా వారి ఖాతాల్లోనే డబ్బులు వేసేలా ప్రణాళికలు చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు పొందడం ప్రజల హక్కు అని, వాటికోసం మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పాల్గొన్నారు.



జైనథ్‌ప్రభుత్వ పాఠశాలలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయలశంకర్

• ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

జైనథ్, అక్టోబరు3: నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోగల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన జైనథ్‌లో రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించే పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి అధికారులు నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతోపాటు విద్యావాలంటీర్లను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం లస్మన్న, వీడీ దయానంద్‌రెడ్డి, నాయకులు టి.రాకేష్‌రెడ్డి, ఎన్.ప్రతాప్ యాదవ్, ఎన్.రమేష్‌రెడ్డి, జి.సత్యనారా యణ, విజయ్, ఎన్.లస్మన్న, ముకుంద్‌రావు పాల్గొన్నారు.



కేటీఆర్ ఫ్లెక్సీ దహనం చేస్తున్న మహిళ నాయకులు

కేటీఆర్ ఫ్లెక్సీని దహనం చేసిన కాంగ్రెస్ నేతలు

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబరు 3: రాష్ట్ర మహిళా మంత్రులపై మాట్లాడే విధానాన్ని కేటీఆర్ మానుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ డిమాండ్ చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో మంత్రి కొండాసురేఖపై కేటీఆర్ ప్రమేయంతోనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ బుధవారం పట్టణంలోని ప్రజాసేవాభవన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. కేటీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఇందులో సోనియా, షబానా, జుబేదా, ఖమర్‌బేగం, అఫ్రోజా, గిమ్మా సంతోష్, గుడిపెల్లినగేష్, జైనథ్ మార్కెట్ కమిటీచైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులున్నారు.

గ్రామాల్లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

ఇచ్చోడ, అక్టోబరు 3: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను మండల తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ లక్ష్మణ్ పలు గ్రామాల్లో సర్వేను నిర్వహించారు. గురువారం మండలంలోని అడేగామ(బి) గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యను పటిష్ఠంగా అమలు చేయాలి

ఉట్నూర్, అక్టోబరు3: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్వ ప్రాథమిక విద్యను పటిష్ఠంగా అమలుచేయాలని ఉట్నూర్ ఐసీడీఎస్ సీడీపీఓ మానఉమా అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ఆవరణలో ఉన్న సమావేశ మందిరంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతీ నెలలో పిల్లల బరువు, ఎత్తు జాగ్రత్తగా తీయాలని, వాటిని ఆన్‌లైన్‌లో చేసేటప్పుడు కరెక్ట్‌గా అప్‌లోడ్ చేయాలని అన్నారు. మెనూ ప్రకారం వంట చేయాలని సూచించారు. అనంతరం సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, సీడీపీఓ కలిసి స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

త్వరలోనే అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇస్తాం

• తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ పేదలకు కొత్త రేషన్ కార్డు మంజూరు చేయలేదు : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి, అక్టోబరు3: కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఒక్క కొత్త రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, దాని కారణంగా కొందరికి రైతు రుణమాఫీ కాలేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంజీ, వాల్గొండ, మీరాపూర్, భీంజి తండా, పిట్టబొంగరం తదితర గ్రామాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి మహ్మద్ వాజీద్ అలీతో కలిసి నూతన అదనపు రేషన్ దుకాణాలను ప్రారంభించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు పేద ప్రజల సమస్యలెంటో తెలుసని, గ్రామ ప్రజలు పడుతున్న కష్టాలను చూసి అదనపు రేషన్ దుకాణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.500 గ్యాస్ అందించామని అన్నారు. ప్రతీ ఇంటికి 200 యూనిట్‌ల ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. త్వరలో ఇంద్రవెల్లి నుంచి వడగావ్ వరకు అదే విధంగా జెండా గూడ గ్రామం వరకు రోడ్డు వేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ మెస్రం లక్ష్మణ్‌రావు, కోరంగ సుకంట్‌రావు, వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, నాయకులు ఎం.డి.మసూద్, సోన్ కాంబ్లే జితేందర్, వివిధ గ్రామ పటేళ్ళు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



కొత్త రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451